నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

మంగళవారం 28 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 28, 2023 | HYDERABAD | పేజీలు PAGES : 16





ముషీరాబాద్ నియోజకవర్గ రోడ్‌షోలో మంత్రి కేటీఆర్, అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీ ప్రభాకర్ తదితరులు





అంబర్‌పేటలో జరిగిన రోడ్ షోకు హాజరైన అసంఖ్యాక ప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**నగరాభివృద్ధికి బీజేపీ, కాంగ్రెస్ చేసిందేమీ లేదు**

**బరాబర్ బీఆర్ఎస్ వెంటే హైదరాబాదీలు**



# కరెంటు మాదిరిగానే 24 గంటలు నీళ్లిస్తాం

## మూడోసారి అధికారంలోకి రాగానే చేస్తాం

- మూడేండ్లలోనే 36 బ్రిడ్జిలను పూర్తి చేశాం
- కేంద్రం నిర్మిస్తున్న రెండు ఫ్లై ఓవర్లూ అసంపూర్తిగానే..
- అంబర్‌పేటకు మెట్రో రైలు తీసుకొస్తాం
- మూసీపై 14 బ్రిడ్జిలను మంజూరు చేశాం
- రెండేండ్లలో మూసీ సుందరీకరణ చేస్తాం
- కాంగ్రెస్ పాలనలోనే భోలక్‌పూర్‌లో కలుషిత జలాలు
- బీఆర్ఎస్ పాలనలో ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీళ్లు
- కేంద్రం వరద సాయం రూపాయి ఇయ్యలె..
- ఏం ముఖం పెట్టుకుని ఓట్లడగుతుండ్రు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- ముషీరాబాద్, అంబర్‌పేట్ నియోజకవర్గాల్లో రోడ్ షో

సెంటర్ స్ప్రెడ్‌లో..

**తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత** 24 గంటల కరెంట్ తరహాలో హైదరాబాద్ మహానగరంలో 24 గంటల మంచినీరు సరఫరా చేస్తామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. ముషీరాబాద్, అంబర్‌పేట్ నియోజకవర్గాల బీఆర్ఎస్ అభ్యర్థులు, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా సోమవారం మంత్రి కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల్లో జరిగిన కార్నర్ మీటింగ్‌లలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలతో నగరాభివృద్ధి ఆగిపోతుందని, నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ వెంటనే హైదరాబాద్ జనాలు బరాబర్ ఉంటారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో నగరంలో ఎస్ఆర్‌డీపీ కింద మూడేండ్లలోనే 36 బ్రిడ్జిలను పూర్తి చేశామని, కేంద్రం చేపట్టిన అంబర్‌పేట, ఉప్పల్ బ్రిడ్జిలు ఇంకా ఎందుకు పూర్తి కాలేదని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న తాత్సారాన్ని ఆయన ప్రశ్నించారు. అంబర్‌పేట వరకు మెట్రో రైలు తీసుకొస్తామని చెప్పిన ఆయన మూసీపై 14 బ్రిడ్జిలు మంజూరయ్యాయని, రెండేండ్లలో మూసీ సుందరీకరణ పూర్తి చేస్తామన్నారు. నగరానికి కేంద్రం నుంచి రూపాయి వరద సాయం తీసుకురాని కిషన్‌రెడ్డి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లడుగుతడన్నారు. అంబర్‌పేట, ముషీరాబాద్‌లలో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుసుడు ఖాయమనే కిషన్‌రెడ్డి, లక్ష్మణ్‌లు పారిపోయారని ఎద్దేవా చేశారు. నిత్యం జనాల్లో ఉండే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్‌లను మరోసారి గెలిపించాలని మంత్రి కేటీఆర్ కోరారు.

**- సిటీబ్యూరో, నవంబర్ 27(నమస్తే తెలంగాణ)**